ప్రజాశక్తి

శనివారం 20 ఏప్రిల్ 2024 — 8 పేజీలు



తిరుపతి

చిత్తూరు

రాజ్యాంగానికి మోడీ ముప్పు

బిజేపీ శక్తులను ఓడించండి
ఇండియా ఫోరంను గెలిపించండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి, దాని కూటమి శక్తులను ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పిలుపునిచ్చారు. మళ్లీ మోడీ ప్రధాని అయితే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే భారత దేశం పూర్తి స్థాయి హిందూ దేశంగా మారిపోతుందనీ, రాజ్యాంగానికే ప్రమాదం వాటిల్లుతుందని హెచ్చరించారు. వామపక్షాలతో కూడిన ఇండియా ఫోరం అభ్యర్థులను గెలిపించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో శుక్రవారం సిపిఎం శ్రీకాళహస్తి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన వందవాసి నాగరాజు మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడటంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి ఎన్నికల్లో గెలవాలని చూస్తోందని విమర్శించారు. మోడీ పాలనలో

ప్రసంగిస్తున్న వి.నాగరాజు

నిరుద్యోగం, ఆకలి, దారిద్ర్యం పెరిగిపోయిందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ పరిచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ, తిరగబడ్డ నాయకులపై ఈడి, ఈసీ, సిబిఐలను ప్రయోగించి అణగదొక్కే ప్రయత్నం చేసిందని విమర్శించారు. ఏపీ విషయంలోనూ తీరని అన్యాయం చేసిన ఎన్డీఏ కూటిమితో ప్రతిపక్ష పార్టీలైన టిడిపి, జనసేనలు జతకట్టడం సిగ్గుచేటు అన్నారు. మోడీ విధానం దేశానికి ప్రమాదమని హితవు పలికారు. హిందుత్వ నినాదంతో మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్న బీజేపీ, దాని కూటమి శక్తులను ప్రజలు తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక హోదా, పోలవరం, మన్నవరం, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు 2లో

నేడు సిపిఐ అభ్యర్థి పి.మురళి నామినేషన్

సిపిఐ అభ్యర్థి పి.మురళి ఇండియా ఫోరం పార్టీల ఆధ్వర్యంలో శనివారం నామినేషన్ వేయనున్నారు. శనివారం ఉదయం 10 గంటలకు బైరాగిపట్టెడ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకూ ర్యాలీ సాగుతుంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి.రమాదేవి ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, సిపిఎం శ్రేణులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొనాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి విజ్ఞప్తి చేశారు.



పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ఆర్‌కె రోజా

చింతామోహన్

నామినేషన్ల కోలాహలం

తిరుపతి జిల్లాలో 3+17 / చిత్తూరు జిల్లాలో 3+13

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

నామినేషన్ల ప్రక్రియ రెండో రోజూ కోలాహలంగా సాగింది. అతిరథ మహారథులు శుక్రవారం నామినేషన్లను వేస్తూ, ర్యాలీలకు భారీ జనసమీకరణ చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి గురువారమే కుప్పం చేరుకుని, శుక్రవారం దేవాలయం, మసీదు, చర్చిల్లో పూజలు, ప్రార్థనలు నిర్వహించి, భారీ ప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం నామినేషన్‌పత్రాలను తహశీల్దార్‌కు అందజేశారు. మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజా సైతం భారీ జనసమీకరణతో విచ్చేసి నామినేషన్లు వేశారు. శుక్రవారం తిరుపతి జిల్లాలో ఎంపికి చింతామోహన్, మద్దిన గురుమూర్తి, సి.నవ్యకిరణ్ నామినేషన్ వేశారు. 17 మంది అసెంబ్లీకి దాఖలు చేశారు. చిత్తూరు జిల్లాలో ఎంపి అభ్యర్థులు ఎన్.రెడ్డెప్ప, ఎన్.రెడ్డెమ్మ, దుగ్గిరాల నాగేశ్వరరావు నామినేషన్లు వేశారు. 13 మంది అసెంబ్లీకి దాఖలు చేశారు.

(నామినేషన్ వార్తలు సెంటర్‌స్ప్రెడ్‌లో)

చిత్తూరు జిల్లా పార్లమెంట్

వైసిపి	టిడిపి	కాంగ్రెస్	ఇతరులు
2	–	–	1

చిత్తూరు జిల్లా అసెంబ్లీ

వైసిపి	టిడిపి	కాంగ్రెస్	ఇతరులు
7	4	–	2

తిరుపతి జిల్లా పార్లమెంట్

వైసిపి	టిడిపి	కాంగ్రెస్	ఇతరులు
2	–	1	–

చిత్తూరు జిల్లా అసెంబ్లీ

వైసిపి	టిడిపి	కాంగ్రెస్	ఇతరులు
3	6	2	6

తమిళనాడు ఎలక్షన్ సామాగ్రి సీజ్

2లో

2లో

నేడు సత్యవేడుకు చంద్రబాబు రాక

ప్రచారంలో పదనిసలు

మునక్కాయలు గుత్తులుగా ఉండడంతో ఆసక్తిదాయకంగా కరుణాకర్‌రెడ్డి ప్రచారం

పార్వేటిమండపం అడవిలో మంటలు

వేలాది హెక్టార్లలో చెట్లు దగ్ధం

ప్రజాశక్తి - తిరుమల

వేసవి వచ్చిందంటే చాలు.. అగ్ని ప్రమాదాలు ఏదో ఒక మూల జరుగుతూనే ఉంటాయి. పచ్చని శేషాచలం అడవులు సైతం బుగ్గిపాలవుతుంటాయి. ఎండలు మండిపోతున్న నేపథ్యంలో తిరుమల కొండల్లో పార్వేట మండపం సమీపంలోని టిటిడి అటవీ ప్రాంతంలో గురువారం రాత్రి మంటలు చెలరేగాయి. మంటలు భారీ ఎత్తున ఎగిసిపడ్డాయి. వెంటనే గుర్తించిన టీటీడీ ఫారెస్ట్ , వైల్డ్ లైఫ్ అధికారులు అప్రమత్తమై మంటలను అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు. అటు పోలీసులు ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకొని మంటల్ని అదుపు చేసే పనిలో పడ్డారు. ఈ ప్రాంతంలో టీటీడీ శ్రీవారి కోసం శ్రీగంధం చెట్లను ఏర్పాటు చేసి పెంచుతుంది. ఘటనా స్థలంలో రెండు ఫైర్ ఇంజన్లు రెండు వాటర్ ట్యాంకులతో అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే ఈ ప్రమాదం ఎలా జరిగిందనేది ఇంతవరకు

ఎవరికి సమాచారం లేదు. టీటీడీ అధికారులు...వేసవి దష్ట్యా చర్యలు తీసుకున్నారు. అటవీ ప్రాంతంలో మంటలు వ్యాపించకుండా మట్టిరోడ్లు, మధ్యలో ఎండిన చెట్లు ఏమైనా ఉన్నా కూడా వాటిని కూడా తొలగించారు. అయినప్పటికీ ప్రమాదం జరగడంతో టీటీడీ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ మంటలకు సంబంధించిన వీడియోను ఓ నెటిజన్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. గత రాత్రి నుంచే 2లో

వసతులు లేక కూలీల వ్యథ

మండే 'ఉపాధి'

ప్రజాశక్తి - దొరవారిసత్రం

మండు వేసవిలో జనం బయటకు రావడానికే భయపడే పరిస్థితి. కానీ జీవనోపాధి కోసం ముఖ్యంగా అసంఘటిత కార్మికులు మండుటెండల్లోనే పని చేయాల్సి వస్తోంది. ఉపాధి కార్మికులకు వేసవిలో ఉదయమే వచ్చి 10 కల్లా వెళ్లిపోయే వెసులుబాటు ఉంది. అంతేకాదు, పనిచేసే చోట వేసవి ఉపశమనం పొందేలా వారికి సౌకర్యాలను అందించాలి. అయితే గత రెండు మూడేళ్లగా ఉన్నతాధికారులు వసతులు పట్టించుకుంటున్న పాపాన పోవడం లేదు. దీంతో మండుటెండలోనే చెమటలు కక్కుతూ ఉపాధి పనులు చేస్తూ కూలీలు వడదెబ్బ బారిన పడుతున్నారు. కనీసం వీరికి టెంట్, మంచినీళ్లు, మజ్జిగ వంటి ఉపశమనాలూ లేకపోవడం బాధించే అంశం.

గ్రామీణ ప్రాంతాల్లో వామపక్షాల పోరాటాల ఫలితంగా ఉపాధి హామీ పథకం అమలవుతోంది. ఇది నిరుపేద కుటుంబాలకు వరంలా మారింది. జీవనోపాధి కోసం భానుడు నిప్పుల కొలిమిలా తన ప్రతాపాన్ని చూపిస్తున్నప్పటికీ ఎండ తీవ్రతను లెక్కచేయకుండా ఉపాధి కూలీలు పరుగులు పెడుతున్నారు. వేసవి కావడంతో ఉదయం ఏడు గంటల నుంచే ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. తీవ్రమైన ఎండలలో పనులు చేపట్టాలంటే కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. ఎండల నుంచి కాసేపు ఉపశమనం పొందేందుకు కూలీలు నీడన కూర్చునేందుకు పని చేసిన 2లో

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగానికి మోడీ ముప్పు

సాధించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనీ, మళ్లీ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడిగేందుకు జనంలోకి వస్తారని ప్రశ్నించారు. ఏపీకి ప్రత్యేక హోదా రావాలన్నా, భారత రాజ్యాంగానికి భద్రత కావాలన్నా వామపక్షాలతో కూడిన ఇండియా కూటమి అధికారంలోకి రావాలనీ, ఈ నినాదాన్ని సిపిఎం కార్యకర్తలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపుకు కష్టపడాలని సూచించారు. అనంతరం శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇండియా కూటమి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పోతుగుంట రాజేష్ నాయుడును కార్యకర్తలకు పరిచయం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పట్టణ బాధ్యుడు గంధం మణి, ఎస్ఎం షరీఫ్, పెనగడం గురవయ్య, రంగయ్య, హరినాథ్, ఓ.వెంకటరమణ, సత్య, వేణు, రెడ్డిపల్లి సురేష్, రాజా, వెలివేంద్రం, గురునాథం, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి పతనం మొదలైంది : చింతామోహన్

ప్రజాశక్తి - వెంకటగిరి రూరల్

భారతీయ జనతా పార్టీకి పతనం మొదలైందని కేంద్ర మాజీ మంత్రి చింత మోహన్ శుక్రవారం అన్నారు. ఇండియన్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి పార్లమెంటరీ అభ్యర్థిగా డాక్టర్ చింతామోహన్ గూడూరులో నామినేషన్ చేసిన అనంతరం వెంకటగిరి పట్టణంలోని క్రాస్ రోడ్డు నందు ప్రచారంలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ను అరెస్టు చేసి జైలులో పెట్టించడం వారి నియంతత్వ పాలనకు అద్దం పడుతుందని,దేశం రాష్ట్రం బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని , పేదలకు విద్య వైద్యం ప్రతి కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం కావాలంటే కాంగ్రెస్ని ఆదరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుపరం చేస్తూ, పేదవారు ప్రయాణం చేస్తున్న ప్యాసింజర్ రైళ్లను రద్దు చేసి, కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఎద్దేవా చేశారు. వెంకటగిరి పట్నం అభివృద్ధి చెందాలంటే ఆనాడు కాంగ్రెస్ పార్టీ నిర్మాణాలు చేపట్టిన మన్నవరం బెల్ ఫ్యాక్టరీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని, తద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే పరిస్థితి ఉంటుందన్నారు.

బిజెపి తొత్తులుగా మారిన టిడిపి, వైసిపి

ప్రజాశక్తి - చిత్తూరు

రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్, బిజెపితో కలిసి పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ బిజెపి తొత్తులుగా మారి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతున్నారని వి సి కె పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గణపతి అన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విసికె పార్టీ జాతీయ అధ్యక్షులు తిరువనవేలన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల్లో పోటీ చేయనున్నట్లు తెలిపారు. చిత్తూరు జిల్లాలో ఒక పార్లమెంటు, ఏడు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితా శుక్రవారం విడుదల చేయనున్నట్లు తెలిపారు. బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొచ్చి అణగారిన వర్గాల హక్కులను హరిస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో వీసీకే పార్టీ నాయకులు బాలకృష్ణ, విజయకుమార్, దేవా, గోవిందప్ప, సంతోష్, ఏసు, మహిళా నాయకురాలు మాధవి పాల్గొన్నారు.

పార్వేటిమండపం అడవిలో మంటలు

శేషాచలం అడవుల్లో మంటలు చెలరేగినట్టు తెలుస్తోంది. ప్రమాదానికి కారణం తెలియరాలేదు. మధ్యాహ్న సమయంలో ఉష్ణోగ్రతలు పెరగడమే కారణమని అనుమానిస్తున్నారు.

తమిళనాడు ఎలక్షన్ సామాగ్రి సీజ్

ప్రజాశక్తి - తడ, పుత్తూరు

తడ మండలం భీమునిపాళెం చెక్‌పోస్టు వద్ద 2 లోల 50వేల విలువ గల సరైన పత్రాలు లేని ఎలక్షన్ సామాగ్రిని పట్టుకుని సీజ్ చేశారు. తడ పోలీసులు అందించిన వివరాల మేరకు భీమునిపాళెం చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేస్తుండగా తమిళనాడుకు చెందిన ఓ పార్టీకి చెందిన ఎలక్షన్ సామాగ్రి ఎలాంటి బిల్లుల పత్రాలు లేకుండా ఓ వాహనం ఆంధ్రాలోకి పర్మిట్ లేకుండా ప్రవేశించింది. వాహనాన్ని సీజ్ చేసి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పుత్తూరులో...కర్నాటక నుంచి అక్రమంగా ఓ ఆటోలో తరలిస్తున్న 46 మద్యం బాక్సులను పట్టుకున్నారు. పట్టుబడిన నిందితుని సమాచారం ప్రకారం ఓ గదిలో దాచి ఉంచిన మరో 239 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి జిల్లా నారాయణవనం మండలం పుత్తూరు కళ్యాణ మండపం దగ్గర జనరల్ స్టోర్ వద్ద సబ్ ఇన్‌స్పెక్టర్ డి.లక్ష్మీనారాయణ సిబ్బందితో కలిసి తెల్లవారుజామున గస్తీ తిరుగుతూ ఇద్దరు వ్యక్తులపై అనుమానం వచ్చి విచారించారు. మద్దూరు సుబ్రమణ్యం, మైనపాటి లీలాకృష్ణలను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా తిరుపతి - చెన్నయ్ బైపాస్‌రోడ్డులో ఉన్న వెయిట్ బ్రిడ్జిలో ఉన్న రూమ్ నంబర్ 28-17/14 లో కొన్ని మద్యం బాక్స్ ఉన్నట్లు తెలియజేశారు 239 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ 17 లక్షల 23వేల 680గా ఉంటుందని గుర్తించారు. సబ్‌ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఎస్ఐలు వీరిని అరెస్టుచేసి రిమాండ్‌కు పంపించారు.

తిరుమల వాసులకు మేలు చేసింది భూమనే: అజయ్ కుమార్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుమల వాసులు ఏళ్ల తరబడి అనుభవిస్తున్న సమస్యలకు మంచి పరిష్కారం చూపించిన వ్యక్తి భూమన కరుణాకర్ రెడ్డి మాత్రమేనని తిరుపతి జిల్లా వైసిపి యువజన విభాగం అధ్యక్షులు ఆరే అజయ్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్కడి నుంచో వచ్చి నేడు భూమన కుటుంబంపై విమర్శలు చేస్తూ ఓట్లు దండుకోవడానికి ప్రగల్భాలు పలుకుతున్న ఆరణి శ్రీనివాసులకు ఈ విషయాలు తెలుసా అని ప్రశ్నించారు. తిరుపతి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతూ ఉద్యోగాల కల్పన కోసం తిరుపతి కార్పొరేషన్ పరిధిలో భూమి కొరత ఉండడంతో శెట్టిపల్లి గ్రామాన్ని నగరపాలక సంస్థలో విలీనం చేసి తద్వారా వచ్చిన శెట్టిపల్లి భూముల్లో ఐటి కారిడార్ ఏర్పాటు చేయాలని మంచి లక్ష్యంతో భూమన అభినయ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. పసుపులేటి సురేష్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో టిడిపికి బలిజలు దూరమయ్యారని గ్రహించి చంద్రబాబు నాయుడు ఓటమి జాబితాలో తిరుపతిని చేర్చి పవన్ కళ్యాణ్ కు అప్పగించారన్నారు.

అభినయరెడ్డిపై ఈసీ చర్యలు తీసుకోవాలి: చినబాబు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

నామినేషన్ దాఖలు చేయడానికి వెళ్లిన భూమన అభినయ రెడ్డి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో రెండు గంటలసేపు ఎందుకు ఉన్నారని, దీనిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని టిడిపి తిరుపతి పట్టణ అధ్యక్షులు వట్టికుంట శంకరనారాయణ (చినబాబు) డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం అభినయరెడ్డి తన నామినేషన్ పత్రాలలో తనకు గాజులమండ్యం, ఎస్వీ పురం గ్రామాల పరిధిలో 19 ఎకరాల 66 సెంట్లు భూమి ఉందని చూపారన్నారు. దీనికి సమీపంలోనే టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల పట్టాలు కేటాయించడం జరిగిందన్నారు. అభినయరెడ్డి భూమి విలువ పెరగడానికి వేల మంది ఉద్యోగులకు దూరం అవుతున్న లెక్కచేయకుండా తమ సొంత ప్రయోజనాల కోసం టీటీడీ ఉద్యోగులను బలి పశువులను చేశారని అన్నారు. సొంత మనుషులకు లాభం చేకూర్చడానికి మాస్టర్ ప్లాన్ రోడ్లలో మార్పులు చేసి కోట్ల రూపాయలు వెనకేసుకున్నారని, ఎన్ని చేసిన తిరుపతిలో ఆరని శ్రీనివాసులు అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, లక్ష్మీపతి నాయుడు, సుబ్బరామ నాయుడు పాల్గొన్నారు.

కబ్జా భూముల పరిశీలన

ప్రజాశక్తి -రామచంద్రాపురం

మండలంలోని అనుపల్లి రెవెన్యూ లెక్క దాఖలాలోని కబ్జా భూములను మండల రెవెన్యూ సిబ్బంది శుక్రవారం తనిఖీ చేశారు. అనుపల్లి రెవెన్యూ లెక్క దగ్గరలోని సర్వేనెంబర్ 364, 365, 367, 361 సర్వే నెంబర్లలో ని భూములను కొంతమంది అధికార పార్టీ నాయకులు ఆక్రమణలకు పాల్పడి చదును చేస్తున్న విషయం తెలుసుకొని పరిశీలించారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృష్ణమ్మ మాట్లాడుతూ 'ఆ సర్వే నెంబర్లలో వేరే వారి పేరుతో డీకేటి పట్టాలు మంజూరు చేశారని వారి భూముల్లో మీరు ఎలా చదును చేస్తారు?' అని ఆక్రమణదారులను ప్రశ్నించారు. అటవీ శాఖకు చెందిన బీట్ ఆఫీసర్ యుగంధర్ ఈ భూములు అటవీ శాఖకు చెందిన భూముల్లో ప్రవేశించి చదును చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించి రెవెన్యూ అటవీశాఖ అధికారులు సంయుక్తంగా నివేదికలను కలెక్టర్కు పంపనున్నట్లు ఆర్ఐ కృష్ణమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సిద్దయ్య, సచివాలయం సర్వేయర్ మమత, వీఆర్ఏ గీత పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

మండే 'ఉపాధి'

ప్రదేశాల్లో టెంట్లు, గుడారాలు ఏర్పాటు చేయాలి. కానీ వీటి జాడ ఎక్కడ కనబడడం లేదు. దీంతో కూలీలు ఎర్రటి ఎండలోనే పనిచేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో ఎండ తీవ్రతను తట్టుకునేందుకు ప్రభుత్వం నల్ల తార్పాల్ పట్టలను అందుబాటులో తీసుకొచ్చింది కానీ ఎండకు నల్ల తార్పాల్ వల్ల అధిక సెగ ఏర్పడుతుందని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పనులు జరిగే పని ప్రాంతాల్లో కూలీలకు ఏదైనా అపాయం జరిగితే అత్యవసరంగా ప్రథమ చికిత్స అందించేందుకు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలి. కానీ ఇప్పటివరకు మెడికల్ కిట్లు ఎక్కడా కానరావడం లేదు. ఉపాధి కూలీలకు వడదెబ్బకు గురి కాకుండా ముందస్తు ప్రణాళికతో ప్రతి పంచాయతీలో ఉపాధి కూలీలకు అందుబాటులో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు , ప్రథమ చికిత్స కిట్లు తో పాటు ఏఎన్ఎం లను ఏర్పాటు చేస్తే కొంతమేరకు ఆరోగ్య సమస్యలకు ఉపశమనం కలుగుతుందని దీనిపై అధికారులు దృష్టి పెట్టాలని ఉపాధి కూలీలు అధికారులను వేడుకుంటున్నారు. ఇంటి వద్ద నుంచి తెచ్చుకున్న మంచినీరు ఎండ తీవ్రతకు సరిపోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. కూలీలకు ఎండ తీవ్రతను తట్టుకునేందుకు టెంట్లు తోపాటుకూలీలకు అందుబాటులో మంచినీటి సౌకర్యం కూడా కల్పించాలని పేర్కొంటున్నారు.

నేడు సత్యవేడుకు చంద్రబాబు రాక

ప్రజాశక్తి - సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణంలో టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 20వ తేదీ శనివారం పర్యటించనున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సత్యవేడు పట్టణం టవర్‌క్లాక్ వద్ద చంద్రబాబునాయుడు రోడ్డుషో జరగనుంది. ఈ నేపథ్యంలో టిడిపి సత్యవేడు ఎంఎల్ఎ అభ్యర్థి కోనేటి ఆదిమూలం శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం సాయంత్రం 4.50కి నారా చంద్రబాబునాయుడు పొదలకూరు మర్రిపల్లి సెంటర్ నుంచి హెలికాప్టర్ ద్వారా బయల్దేరి 5.20కి సత్యవేడు పట్టణం దళవాయి అగ్రహారం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద దిగనున్నారు. అక్కడనుంచి రోడ్డు మార్గాన 5.35కు పట్టణంలోనే టవర్‌క్లాక్ వద్దకు చేరుకుంటారు. రోడ్డుషోలో 6-7.30 వరకూ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. 7.40కి రోడ్డు మార్గాన సత్యవేడు పట్టణంలోని అజయ్ కళ్యాణ మండపం వద్దకు చేరుకుని రాత్రి అక్కడే బస చేయనున్నారు.

పైరవీలతో పదవి పొందింది కిరణ్ కుమార్ రెడ్డి: మల్లారపు మధు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

పైరవీలు చేసి చీకట్లో చిదంబరం కాళ్లు పట్టుకుని ముఖ్యమంత్రి పదవి పొందిన వ్యక్తి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అని, ఇలాంటి వ్యక్తి బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచే పెద్దిరెడ్డిని డిసిసి అధ్యక్ష పదవి కోసం కాళ్లు పట్టుకొన్నారని విమర్శించడం మంచి పద్ధతి కాదని వైసిపి రాష్ట్ర ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు మల్లారపు మధు హెచ్చరించారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పదవీ దాహంతో కూటమి పార్టీలతో చేరి ప్రజాదరణ కలిగిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై విమర్శలు చేస్తున్నారని, క్యాంపు రాజకీయాలు నడిపి పదవి పొందిన కిరణ్ ఇకనైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు.

కైలాస కోనలో అటవీ అధికారుల దౌర్జన్యం

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్:
నారాయణవనం మండలం అరణ్యం కండ్రిగ పంచాయతీ పరిధిలోని కైలాసకోనలో ఫారెస్టు అధికారులు శుక్రవారం దేవస్థానానికి ఇబ్బంది కలిగించే దారి నిర్మాణ పనులు చేస్తుండడంతో ఆ గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వెంకటేసులు, మురళి, ప్రకాష్, సురేష్‌తోపాటు 20మంది గ్రామస్తులు అక్కడికి చేరుకున్నారు. వారి నిలదీతతో కార్వేటినగరం రేంజి ఆఫీసు నుండి సెక్షన్ ఆఫీసరు వచ్చి సంప్రదింపులు చేసి దేవస్థానానికి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తామని, అంతవరకు ఆటంకం కలిగించే పని ఆపుతామని తెలిపారు. కొద్ది రోజుల్లోనే పై అధికారులతో మాట్లాడి పనులు ఆపిస్తామని తెలిపారు. నారాయణవనం పోలీసులు జయరాం నాయక్, ఏఎస్ఐలు ఆశీర్వాదం సంఘటనా స్థలం వద్దకు చేరుకున్నారు. ఫారెస్టు సెక్షన్ ఆఫీసరు రవిరావు పనులను ఆపించి మార్పుచేసిన తరువాతే పనులు చేపడతామని హామీ ఇచ్చి సర్దుబాటు చేశారు.

ఫారెస్టు ఆఫీసర్ జోక్యంతో సమసిన వివాదం

సంఘటనా స్థలంలో చర్చిస్తున్న పోలీసులు, ఫారెస్టు అధికారులు

డివైఈవోను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

వంద శాతం నమోదుకు సహకరించాలి: డివైఇవో

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :
వచ్చే విద్యా సంవత్సరంలో వంద శాతం పిల్లల నమోదుకు స్వచ్ఛంద సేవా సంస్థలు సహకరించాలని పుత్తూరు డివైఇవో ప్రభాకర్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నెహ్రూ యువజన సేవా సంఘం అధ్యక్షురాలు జ్యోతిలక్ష్మి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకమ రాజు డివైఈవోను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్, ఉపాధ్యాయులు మోహన్ రాజు, నెహ్రూ యువజన సేవా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మేరిగ మురళిని ఆదరించండి: వైసిపి

- నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి -కోట :
గూడూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళిని ప్రతి ఒక్కరూ ఆదరించి గెలిపించాలని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని పలు చోట్ల ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేరిగ. మురళి తనయుడు మేరిగ రేవంత్ చక్రవర్తి పాల్గొని వైసిపిలో అభివృద్ధిని గుర్తు చేసుకుని మళ్లీ వైసీపీ తరపున గూడూరులో పోటీ చేస్తున్న తమ నాన్న మేరిగ మురళిని గెలిపించాలని కోరారు. అయితే కోట పట్టణ ప్రజలు రేవంత్ చక్రవర్తిని ఆప్యాయంగా ఆదరిం చారు. ఈ కార్యక్రమంలో కోట బిట్ టు ఎంపిటిసి షేక్ మొబీన్ బాష, అద్దాల శివకుమార్, సర్పంచ్ ఇండ్ల వెంకటరమణమ్మ, ఉప సర్పంచ్ గాది భాస్కర్, తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి

నాయీ బ్రాహ్మణుల సంక్షేమమే టిడిపి ధ్యేయం: సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:
నాయీ బ్రాహ్మణుల సంక్షేమమే లక్ష్యంగా టిడిపి కృషి చేస్తుందని టిడిపి కూటమిఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. నాయీ బ్రాహ్మణ సాధికారతకు టిడిపి కృత నిశ్చయంతో ఉందని చెబుతూ చంద్రబాబు ప్రకటించిన బిసి డిక్లరేషన్ లో ప్రకటించిన హామీలను వివరించే కరపత్రాలను శుక్రవారం సుధీర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకుడు గోపి, కృష్ణమూర్తి, మహేంద్ర, రమేష్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, మహేష్, శంకర్, గిరిజన విభాగం తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు సుబ్బయ్య పాల్గొన్నారు.

ఏకలవ్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ:
మండలంలోని గిరిజన ఏకలవ్య పాఠశాల విద్యార్థులు దేశవ్యాప్తంగా ప్రభుత్వ నిర్వహిస్తున్న ప్రేరణ ఉత్సవ పోటీల్లో జిల్లా స్థాయిలో 100 పాఠశాలలు పాల్గొన్నాయి. ఇందులో తొమ్మిదవ తరగతి చదువుతున్న ఏకలవ్య విద్యార్థి ఎం యువకురణ్ నాయక్ గుజరాత్ లో జరగనున్న రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ విద్యార్థి జిల్లా స్థాయిలో ఎంపిక కావడంతో మండలాల్లోని విద్యాశాఖ అధికారులు రవీంద్రనాథ్ ముని సుబ్రహ్మణ్యం ఆనందం వ్యక్తంచేశారు. ఈ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపడానికి కారకుడైన ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ దామోదర్ నాయుడు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కుక్కల బెడద ఆగేదెప్పుడో..?

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :
వడమాల పేట మండలంలోని. ఎస్‌బిఆర్ పురం గ్రామ పంచాయతీలో కుక్కలు ప్రజలను బెంబేలెత్తి స్తున్నాయి. సుమారు గ్రామంలో 500కు పైగా కుక్కలు తిరుగుతున్నాయి. ఇవి పగలు, రాత్రి తేడా లేకుండా మనుషులు, వాహన చోదకులు, పిల్లలు, వృద్ధుల వెంట పడి తరుముతున్నాయి. ఈ కారణంగా గ్రామంలోని వీధుల్లో నడిచి వెళ్లాలన్నా భయం గుప్పెట్లో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

తమకు కుక్కల బెడద అధికంగా వుందని గతంలోసంబంధిత అధికారు లకు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

డాక్యుమెంట్ దారిపోయినవి

J. రాజ S/o. J. రామమూర్తి, వయస్సు 36 పంత్రాంపల్లె విలేజ్ & పోస్ట్ గల కొబ్బరి ఆకులతో కప్పబడియుండు మా పాత ఇల్లు సుమారు 25 సంవత్సరముల క్రితం కాలిపోయింది. నాకు ఒరిజినల్ డాక్యుమెంటు నెం.5207/1995. ఈ గుడిసెలో కాలిపోయింది. ఒరిజినల్ డాక్యుమెంట్ కాలిపోయినట్లు చట్టప్రకారం నేను పూర్తిగా బాధ్యత వహిస్తాను. నా ఆధార్ నెం.617157984844, సెల్:9381790064
Deponent
Shorn before me on
19.04.2024 at Chittoor

IN THE COURT OF THE IVTH JUDICIAL 1ST CLASS MAGISTRATE CUM CIVIL JUDGE(JUNIOR DIVISION),CHITTOOR
O.S.No. 281 of 2023
Between:
K.RAMBABU ....Plaintiff
And:
M.C.PRAVEEN ....Defendant
SUIT SUMMONS TO DEFENDANT
M.C.Praveen,
S/o Late M.Chandrasekhar Chetty
Old D.No.33-1,New D.No.2-3,
Bazaar Street, Penumur Town &
Mandal,Chittoor District
Sir,
Please take suit summons that above suit filed against you for recovery of money and said suit stands posted to **30-04-2024** for your appearance.Hence your are directed to appear before above court on **30.04.2024 at 10.30 A.M** and file your objection if any either in person or through your advocate, otherwise the matter will be decided exparte.
Sd/-N.SARAVANA KUMAR,
Advocate for the Plaintiff
Place: Chittoor, Date : 19.04.2024

IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: TIRUPATI
I.A. No.167 OF 2023
O.S.No.648 OF 2023
Meda Narasa Reddy ...Petitioner/Plaintiff
Vs.
P. Eswara Rajasekhar & others
...Respondents/Defendants
NOTICE TO THE RESPONDENTS No.3 & 4
To
R-3:Chennepalli Anuradha, W/o C.Ramakrishna Reddy,
R-4:Chennepalli Ramakrishna Reddy, S/o not known to the plaintiff, Defendants No.3 & 4 are residing at D.No.18-3-52/D5, Santhi Nagar, Khadi Colony, Kapiltheertham Road, Tirupati.
Please take notice that the above I.A. No.167/2023 is posted to 29.06.2024 and the above I.A. is advanced from 29.06.2024 to 15.05.2024 for your appearance and you have to appear before the said court on that day, either by yourself or through your advocate at about 10.30 a.m. or else you will be set exparte and the case will be proceeded in your absence.
Date of hearing: 15.05.2024
M.Vani,
P.Muralikrishna Reddy,
Advocates, Tirupati.

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE :: PUTTUR
O.S.No.331 / 2021
Neerjala Viswanadham ... Plaintiff
Vs.
M.Ramachandra Reddy and Others
...Defendants
SUMMANS TO THE DEFENDANTS NO.3
D.Chengal Rayulu, S/o. Peddana Boyadu, Nethakuppam Village & Post, R.C.Puram Mandal, Chittoor Dist.,
Please take a summons that the above suit filed against you and others and case is posted to 22.04.2024 for your appearance. You shall appear on 22.04.2024 at 10:30am either in person or by advocate if you failed to do so case will be decided in your absence.
T.M.PURUSHOTHAM,
K.NEELADRI
Advocates, Tirupati.

IN THE COURT OF THE IVTH JUDICIAL 1ST CLASS MAGISTRATE CUM CIVIL JUDGE(JUNIOR DIVISION),CHITTOOR
I.A.No. 34 of 2023
O.S.No. 281 of 2023
Between:
K.RAMBABU ...Petitioner/Plaintiff
And:
M.C.PRAVEEN ...Respondent/Defendant
NOTICE TO RESPONDENT/DEFENDANT
M.C.Praveen,
S/o Late M.Chandrasekhar Chetty
Old D.No.33-1,New D.No.2-3,
Bazaar Street,Penumur Town &
Mandal, Chittoor District
Sir,
Please take notice that above I A filed against you for attachment of Petition Schedule property and said I.A stands posted to **30-04-2024** for your appearance. Hence your are directed to appear before above court on **30.04.2024 at 10.30 A.M** and file your objection if any either in person or through your advocate, otherwise the matter will be decided exparte.
Sd/-N.SARAVANA KUMAR,
Advocate for Petitioner/ Plaintiff
Place: Chittoor, Date : 19.04.2024

IN THE COURT OF THE VII ADDL DISTRICT JUDGE :: GUDUR
G.O.P No 22 /2024
In the matter of Minors by namely 1. Poolambeti. Poorna Dattan son of late Poolambeti. Sairam, Hindu, aged about 3 years of minor child, residing at D.No 2-2-161, near Y. Circle, Shar Road, Sullurupeta town and Mandal, Tirupathi Dt.
Akepati Divyabharathi, Wife of late Poolambeti Sai Ram Hindu, aged about 32 years House wife, resident of D.No 2-2-161, Neat Y. Circle, Shar Road, Sullurupeta town Sullurupeta Mandal, Tirupathi Dt.
...Petitioner
V.S
Nil ...Respondent
Whereas the Petitioner filed the petition before the court for accord permission to the petitioner who is natural guardian/mother of the minor ward to sell away the 1/3d joint share of the minor ward along with 2/3d joint share of the petitioner and her mother in-law by namely Poolambeti Lakshmi over the petition schedule property for total sale consideration at Rs 21,00,000/- to the proposed vendee by namely Mahamkali, Giribabu son of Balakrishnaiah, resident of Sai Nagar, Sullurupeta town and Maridal, Tirupathi Dt who entered in to Agreement of sale Dt 19-3-2024 with a direction to deposit the sale proceeds of the 1/3rd share of the minor ward in any nationalized bank till the wards attaining majority and utilize the monthly interest accruing therein. As such anybody has objections, you have hereby appeared before this court on 3-7-2024 and file your objections. If anybody are appeared and file objections, it will be treated as no objection and matter will be determined in the absence of objections.
S GANGI REDDY M.A., B.L
Advocate for the petitioner
Cell No: 9440658156

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
శనివారం 20 ఏప్రిల్ 2024

నామినేషన్ పత్రాలు అందిస్తున్న వైసీపీ తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి



నామినేషన్ వేస్తున్న వైసీపీ పూతలపట్టు అభ్యర్థి సునీల్‌కుమార్

రెండవ రోజు నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల వివరాలు ఇలా..

చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం

- యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ - ఎన్.రెడ్డెప్ప, ఎన్.రెడ్డెమ్మ
- జాతీయ జనసేన పార్టీ - దుగ్గిరాల నాగేశ్వర రావు

అసెంబ్లీ నియోజకవర్గం

పుంగనూరు:
- యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ - పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, పి. స్వర్ణ లత

నగరి:
- యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ - ఆర్.కే. రోజా
- స్వతంత్ర అభ్యర్థి - కే. ధన శేఖర్ శెట్టి

గంగాధర నెల్లూరు:
- సమాజ్ వాద్ పార్టీ - పల్లిపట్టు గుణశేఖర్
- యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ - కళతూరు కృపాలక్ష్మి

పూతలపట్టు:
- యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ - ఎం. సునీల్ కుమార్
- తెలుగు దేశం పార్టీ - కే. మురళి మోహన్ కలికిరి

పలమనేరు:
- యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ - ఎన్.వెంకటే గౌడ్, ఎన్.పావని
- తెలుగు దేశం పార్టీ - ఎన్.అమరనాథ రెడ్డి, ఎన్. రేణుక రెడ్డి

కుప్పం:
- తెలుగు దేశం పార్టీ - నారా చంద్రబాబు నాయుడు

తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం

- యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ - మద్దిల గురుమూర్తి, సి.నవ్య కిరణ్
- కాంగ్రెస్ పార్టీ - చింతామోహన్

అసెంబ్లీ నియోజకవర్గం

గూడూరు:
- యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ - మేరిగ మురళిధర్
- తెలుగుదేశం పార్టీ - గోను సంధ్యారాణి, పాశిం సునీల్‌కుమార్

సూళూరుపేట:
- యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ - కిలివేటి సుభాషిణి
- తెలుగుదేశం పార్టీ - నెలవల విజయశ్రీ
- ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ - గడి తిలక్ బాబు

వెంకటగిరి:
- స్వతంత్ర అభ్యర్థి - అర్మగన్ వయ్యూరు
- రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా - షేక్ షఇ
- తెలుగుదేశం పార్టీ కురుగొండ్ల రామకృష్ణ, కురుగొండ్ల లక్ష్మీసాయి ప్రియ

చంద్రగిరి:
- కాంగ్రెస్ పార్టీ - కె. శ్రీనివాసులు

తిరుపతి:
- యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ - భూమన అభినయ్‌రెడ్డి
- స్వతంత్ర అభ్యర్థి - కె.కాంతారావు
- సోషలిస్ట్ యునిటీ సెంటర్ ఆఫ్ ఇండియా - ఎల్.ఎన్ లక్ష్మీ

శ్రీకాళహస్తి:
- నేషనలిస్ట్ జనశక్తి పార్టీ - డాక్టర్ గానుగపెంట రమేష్

సత్యవేడు:
- తెలుగుదేశం పార్టీ - కోనేటి ఆదిమూలం
- స్వతంత్ర అభ్యర్థి - జడ్డా రాజశేఖర్

నామినేషన్ పత్రాలు అందిస్తున్న వైసీపీ చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప

నామినేషన్ పత్రాలను అందజేస్తున్న టీడీపీ పలమనేరు అభ్యర్థి అమరనాథ్‌రెడ్డి

నామినేషన్ దాఖలు చేస్తున్న టీడీపీ పూతలపట్టు అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్

నామినేషన్ల హోరు.. ప్రచారాలూ జోరు

చిత్తూరు, తిరుపతి జిల్లాలో రెండవ రోజు 6మంది ఎంపీ అభ్యర్థులు, 30మంది ఎమ్మెల్యే అభ్యర్థులు నామినేషన్లు వేశారు. అందులో తిరుపతి నుంచి ముగ్గురు, చిత్తూరు నుంచి ముగ్గురు ఎంపీ అభ్యర్థులు, చిత్తూరు జిల్లాలో 13 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు, తిరుపతి జిల్లాలో 17మంది ఎమ్మెల్యే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పతి, సతీలు ఒకే అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నామినేషన్లు వేశారు. కుప్పంలో మాజీ సీఎం చంద్రబాబుకు సంబంధించి నామినేషన్‌ను నారా భువనేశ్వరీ చేతుల మీదుగా దాఖలు చేశారు. కొన్ని నియోజకవర్గ అభ్యర్థులు భారీ ర్యాలీలు, ఆర్భాటంగా శ్రేణులతో పాటు నామినేషన్ కేంద్రం వరకు వెళ్లి నామినేషన్ వేయగా ఇంకొన్ని చోట్ల ఎలాంటి ఆర్భాటాలు లేకుండా అభ్యర్థులు నామినేషన్లు వేశారు. కేంద్రాల వద్ద పోలీసులు, అధికారులు పట్టిష్ట ఏర్పాట్లు, బందోబస్తు నిర్వహించారు.

ప్రజాశక్తి- యంత్రాంగం

నామినేషన్ వేస్తున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్‌కుమార్

నామినేషన్ దాఖలు చేస్తున్న సూళూరుపేట టీడీపీ అభ్యర్థి విజయశ్రీ

నామినేషన్ వేస్తున్న వైసీపీ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

బావా.. మరదలుకు అన్నాచెల్లెల బీఫారం

జీడి నెల్లూరులో రసవత్తరంగా రాజకీయం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: సార్వత్రిక ఎన్నికల వేళ రాజకీయాల్లో ఆసక్తికర, చర్చనీయాంశమైన విషయాలు వెలుగుచూస్తున్నాయి. ఒకే కుటుంబం, రక్త సంబంధీకులు, దగ్గర బంధువుల మధ్యనే పోరు జరుగుతుండటం విశేషంగా కనిపిస్తోంది. రాష్ట్రంలో అన్నాచెల్లెలు జగన్, షర్మిల వేర్వేరు పార్టీల తరపున వ్యవహరిస్తున్నారు. దీంతో వారి మధ్య ఏర్పడ్డ రాజకీయ వైరం జిల్లా స్థాయిలోనూ బంధువుల మధ్య పోరుకు దారి తీసింది. ఈ ఆసక్తికర అంశం జీడీ నెల్లూరు అసెంబ్లీ స్థానంలో కనిపిస్తోంది.

డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మీ వైసీపీ నుంచి అభ్యర్థిగా బరిలో ఉండగా ఆయన అక్క కుమారుడు రమేష్‌బాబు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీకి దిగారు. దీంతో బావా మరదలుకు అన్నా చెల్లెల్లు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల బీఫారం అందడం విశేషంగా మారింది.

శాంతికి భంగం కలిగితే కఠిన చర్యలు: ఎస్పీ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: కుప్పం, పూతలపట్టులోని నామినేషన్ కేంద్రాలను ఆయా పోలీసు నోడల్ అధికారుల సమక్షంలో జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు సందర్శించారు. ఇందులో భాగంగా పోలీస్ నోడల్ అధికారులకు నామినేషన్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నామినేషన్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతను పర్యవేక్షించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవడంలో వెనకాడకూడదని ఆదేశాలు జారి చేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆరిపుల్లా, చిత్తూరు సబ్-డివిజన్ డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి, కుప్పం డీఎస్పీ శ్రీనాథ్, ఏఆర్ డీఎస్పీ మహబూబ్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

పుంగనూరులో పొలిటికల్ హీట్

- మాజీ సీఎం కిరణ్‌రెడ్డి వ్యాఖ్యలపై పెద్దిరెడ్డి ఫైర్
- ఘాటు విమర్శలు

ప్రజాశక్తి-పుంగనూరు: జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాళ్లు పట్టుకున్నాడని మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఘాటుగా స్పందించారు. పుంగనూరులో నామినేషన్ దాఖలు కార్యక్రమానికి నిర్వహించిన ర్యాలీలో పాల్గొని గోకుల్ సర్కిల్‌లో జరిగిన బహిరంగ సభలో శుక్రవారం కిరణ్ కుమార్ రెడ్డిపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కూడా అసలు సోనియా గాంధీ కాళ్ళే పట్టుకోలేదు నీ కాళ్లు పట్టుకున్నను అని భ్రమలో ఉన్నావే తప్ప అంత అవసరం నాకు ఎప్పటికీ రాలేదు అన్నారు. అసెంబ్లీ వేదికగా తెలంగాణలో పుట్టిపెరిగానని, తెలంగాణ వాసినని చెప్పి ఏ ముఖం పెట్టుకొని ఇక్కడ పోటీ చేస్తున్నావని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి అవ్వడానికి చిదంబరం కాళ్ళు పట్టుకొని జగన్మోహన్‌రెడ్డిపై లేనిపోని కుట్రలు చేసి సీఎం అయ్యావని, కాంగ్రెస్ పార్టీని సర్వనాశనం చేసి సమైక్యాంధ్ర పార్టీ పెట్టి చెప్పులు మెడలో వేసుకుని తిరిగావంటూ ఆరోపణలు చేశారు. జగన్మోహన్ రెడ్డిని 16నెలలు జైల్లో పెట్టి, నిసిగ్గుగా కాంగ్రెస్ పార్టీని వదిలి బీజేపీ పార్టీలో పోటీ చేస్తున్నావంటూ మండిపడ్డారు. పుట్టపర్తిలో సాయిబాబా చనిపోతే శవాన్ని 10రోజులు అడ్డుపెట్టుకొని లారీల్లో బంగారాన్ని బెంగళూరుకు తరలించి చిదంబరంకు భాగం పంచావంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి దంపతులు

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలోని నందనూరు పంచాయతీలోని పలు గ్రామాలలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్, శాంతిరెడ్డి దంపతులు, అదేవిధంగా చిత్తూరు పార్లమెంటు టీడీపీ ఎంపీ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాద్ రావు టీమ్ కలిసి శుక్రవారం ఎన్నికల ప్రచారం జోరుగా సాగించారు. ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీని ఆదరిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తామని తెలిపారు. సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకలు స్వామిదాస్, పూర్ణ చంద్రారెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, నరసింహులు నాయుడు, నారాయణస్వామి నాయుడు, రాజమాణిక్యం, కిరణ్‌కుమార్ రెడ్డి, యాగమరెడ్డి, చిన్నబ్బరెడి పలువురు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో థామస్, శాంతిరెడ్డి దంపతులు

కుటుంబమంతా కలిసి..

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: టీడీపీ చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు కుటుంబ సభ్యులు ప్రచార కార్యక్రమంలో జోరుగా పాల్గొంటున్నారు. శుక్రవారం ఐరాల మండలం దివిటివారిపల్లెలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రసాదరావు సతీమణి సుజాత, కుమారుడు రాదే కన్స్ట్రక్షన్ అధినేత రాదే, కుమార్తె రాజీవి, కోడలు ఎస్తేరు ప్రియాంక, మనవళ్లు రియాన్స్, రిహాన్స్, మనవరాలు మిషికమైరా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. టిడిపి పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి మురళి మోహన్ వారితో కలిసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ సైకిల్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.

ప్రచారంలో ఏంటీ గోల!

పుంగనూరులో వైసీపీ వింత పోకడ

ప్రజాశక్తి-పుంగనూరు: సంప్రదాయం, ఆప్యాయతలు, అభిమానాలకు కేరాఫ్ అడ్రస్ పల్లెసీమలు. వరుసకు రక్తసంబంధీకులు కాకపోయినా ఆదరాభిమానంతో పలకరించుకొని గౌరవించుకొనే రోజుల నుంచి కుటిల రాజకీయం పల్లె వాసుల్లో చిచ్చు రేపే పోకడలకు నానాటికీ తెరతీస్తోంది. రాజకీయ నేతల పరస్పర ఆరోపణలు, రెచ్చగొట్టే మాటలు విపరీత ధోరణికి దారితీస్తున్నాయి. ప్రతి గుర్తింపు కలిగిన పార్టీకి ఏదో ఒక వస్తు రూపేనా ఎన్నికల గుర్తు కేటాయించడం అందరికీ తెలిసిందే. అందులో భాగంగా రాష్ట్రంలో ప్రధాన పార్టీ గుర్తులు దైనందిన జీవితంలో మనకు అవసరాలకు సంబంధించినవిగా ఉన్నాయి. ఆ వస్తువుల వినయోగంకి సంబంధించి పుంగనూరు వైసీపీ ప్రచారంలో వింత పోకడ కనిపించింది. పుంగనూరు వైసీపీ నేతలు బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ఉదయాన్నే ప్రచార కార్యక్రమాన్ని చేపడుతున్నారు. అందులో భాగంగా బుధవారం పట్టణంలో 6గంటలకు వైసీపీ నేతలు ప్రచారాన్ని మొదలుపెట్టారు. క్షత్రియ సంఘం మాజీ అధ్యక్షులు భక్తులు రాజు వద్దకు వెళ్లారు. అభిమానంతో ఆప్యాయంగా పలకరిస్తూ సమీపంలో ఉన్న టీ దుకాణం వద్ద నేతలకు భక్తుల రాజు టీ ఆఫర్ చేశారు. వెంటనే అక్కడికి వచ్చినవారందరికీ స్టాల్ నిర్వాహకులు టీ తయారుచేసి గాజు గ్లాసులో అందించారు. అది జనసేన పార్టీ గుర్తుకు సంబంధించిన గ్లాసు అని అందులో టీ తాగమని నేతలు తిరస్కరించారు. నేతలను ఇబ్బంది పెట్టకుండా స్టాల్ నిర్వాహకుడు పేపర్ కప్పులో టీ ఇచ్చేందుకు ప్రయత్నించాడు. ఆ కప్పునకు పసుపు రంగు ఉండడంతో దాన్ని కూడా నేతలు తిరస్కరించారు. కంగుతిన్న స్టాల్ యజమాని సమీప దుకాణంలో తెల్లటి రంగు కప్పులు తెచ్చి టీ ఇచ్చి మర్యాద చేశారు. దాదాపు 20నిమిషాల పాటు ఈ విషయాన్ని గమనిస్తున్న స్థానికులు ఒకింత ఆశ్చర్యానికి గురైయ్యారు. ఆప్యాయంగా పలకరించి టీ ఆఫర్ చేస్తే నేతల చేసిన ప్రవర్తనను పలువురు తప్పుబట్టారు. ఇంకొందరు విమర్శించారు. బీసీపై పార్టీ చెరకు గుర్తు ఉందని పంట వేయడం మానేస్తారా.. బీఆర్ఎస్ పార్టీ గుర్తు కారు.. అందులో తిరగటం మానేస్తారా.. కాంగ్రెస్ గుర్తు హస్తం.. అలా అని చెయ్యి కట్ చేసుకుంటారా.. అంటూ మండిపడ్డారు. విపరీత ధోరణిని తగ్గించుకొని సాటి మనిషులతో ఆదరాభిమానంతో పలకరించుకొంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు.

నీ అభిమానం చల్లగుండ!

- ఆకర్షణీయంగా బైక్ ప్రచారం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: ఓ వైసీపీ అభిమాని వినూత్నంగా తన బైక్‌ను పార్టీ జెండాలు, ఫ్యానుతో తీర్చిదిద్దారు. బైక్‌కి ముందు భాగంలో ఫ్యాన్ ఏర్పాటు చేసుకొని ఆకర్షవంతంగా స్టిక్కర్లు ఏర్పాటు చేసి శుక్రవారం వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. జీడీ నెల్లూరు వైసీపీ అభ్యర్థి కృపాలక్ష్మి నామినేషన్ సందర్భంగా పాలసముద్రం మండలం, వెంగళరాజుకుప్పం గ్రామానికి చెందిన కుట్టి తన బైక్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. అతనితో ప్రజాశక్తి ముచ్చటించింది. జగన్‌పై అభిమానంతో 2019 నుంచి వాహనాన్ని ఇలా తయారు చేసినట్లు చెప్పాడు. గ్రామంలో టీవీ మెకానిక్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఆయన అభిమానానికి అందరూ ఫిదా అయ్యారు. నీ అభిమానం చల్లగుండా అంటూ పలువురు కితాబు ఇచ్చారు.

బైక్‌కు ఫ్యాన్ ఏర్పాటు చేసుకొని ప్రచారం చేస్తున్న వైసీపీ అభిమాని

కాంగ్రెస్ పార్టీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థిగా బాలగురువం బాబు

ప్రజాశక్తి-సత్యవేడు: కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బాలగురువం బాబుకు అవకాశం దక్కింది. కర్నూలు జిల్లా ఆధోనిలో న్యాయయాత్ర ప్రచారంలో ఉన్న ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షర్మిల గురువార బాల గురువం బాబుకు బీఫారంను అందజేశారు. ఈ సందర్భంగా షర్మిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అరాచకాలు అంతమొందిస్తా..

- ప్రశాంత తిరుపతే ధ్యేయం
- ఎన్నికల ప్రచారంలో జనసేన అభ్యర్థి ఆరని శ్రీనివాసులు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుపతి నియోజకవర్గంలో అరాచకాలకు తావు లేకుండా పరిపాలన అందిస్తానని జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు అన్నారు. ఐదేళ్లలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన కుమారుడు అభినయ్ రెడ్డిలు తిరుపతి నగరాన్ని చెడగొట్టారని ఆరోపించారు. శుక్రవారం 24, 25 డివిజన్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి క్లస్టర్ ఇన్చార్జ్ బుల్లెట్ రమణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. తిరుపతిని ప్రశాంత నగరంగా తీర్చిదిద్దడమే ధ్యేయం అన్నారు. అరాచకాలు, అక్రమాలకు పూర్తిగా చెక్ పెట్టడం జరుగుతుందన్నారు. ఐదేళ్లలో తిరుపతి అభివృద్ధిని గాలికొదిలిన తండ్రి తనయులు తమ స్వంత లభాం మాత్రం చూసుకున్నారని ఆయన విమర్శించారు. ఎన్నికల్లో ఓటేసి గెలిపిస్తే తిరుపతిని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజలంతా ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మోహన్, టిడిపి నేతలు నర్శింహ యాదవ్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, దంపూరు భాస్కర్ యాదవ్, వట్టికుంట చినబాబు, పాటకం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అభినయ్‌ని ఆశీర్వదించండి: భూమన

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుపతిలో అభినయ్‌ను గెలిపిస్తే తిరుపతిని ఆదర్శంగా నిలుపుతాడని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక 46వ డివిజన్ పరిధిలో వైసీపీ నాయకులు పెంచలయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు అందజేస్తూ ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేయాలని అభ్యర్థించారు. భూమన అభినయ్‌ని ఆశీర్వదించాలని కోరారు. జగనన్న ఔదార్యంతో తిరుపతిని దేశంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఒక్క అవకాశం కల్పిస్తే తిరుపతిని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెడుతారని వివరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చొరవతో టీటీడీ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని, జీతాలు పెంచామని, అయితే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కూటమి అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఎన్నికల కమిషన్‌కు తప్పుడు సమాచారం ఇస్తున్నారని తెలిపారు. అందుచేత చంద్రబాబు, పవన్ కల్యాణ్ కూటమిని చిత్తుగా ఓడించాలని భూమన కరుణాకర రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నగర మేయర్ శిరీష, కార్పొరేటర్లు తిరుపతి మునిరామిరెడ్డి, ఎమ్ శేఖర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మట్లి వెంకటరెడ్డి నాయకులు సిద్ధారెడ్డి, ప్రసాద్, రాజగోపాల్ రెడ్డి, తలారి రాజేంద్ర, బాలాజీ, బాల, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ వేస్తున్నా.. రండి!

- బియ్యపు మధుసూదన్‌రెడ్డి పిలుపు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మళ్ళీ శ్రీకాళహస్తి ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టేందుకు ఈ నెల 20వ తేదీన నామినేషన్ దాఖలు చేస్తున్నానని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వైసీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే ఆ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రచారంలో వస్తున్న ప్రజాధరణ చూసి మనం మొన్నే గెలిచినట్లు ఉందన్నారు. నియోజకవర్గంలో సుమారు 26,400 మందికి నా సొంత నిధుల ద్వారా ఎన్నో రకాలుగా సహాయం చేశానని గుర్తు చేశారు. గతంలో శ్రీకాళహస్తి పాలించిన ఎమ్మెల్యేలు ఇంతలా సహాయం చేసిన దాఖలాలు లేవన్నారు. ఇదంతా శ్రీకాళహస్తి ప్రజల భిక్షతోనే జరిగిందన్నారు.

రేపు ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్ష

ప్రిన్సిపాల్ సిహెచ్ సుమలత

ప్రజాశక్తి -దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల పరిధిలోని మావిళ్లపాడులో ఉన్న ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఈ నెల 21వ తేదీ నిర్వహిస్తామని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ సుమలత శుక్రవారం తెలిపారు. ఆరవ తరగతి ఎంట్రన్స్ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారు ముందే విద్యార్థుల హాల్ టికెట్లను హెచ్‌టిటిపిసిల్.ఎపి.ఎంఎస్.ఎపిసిఎఫ్ఎఫ్ఎస్ ఇన్/ స్టూడెంట్ లాగ్ ఇన్.డు నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. లేని పక్షంలో పరీక్ష ఆదివారానికి మందే పాఠశాల వద్ద ఉదయం 9 గంటల లోపు తీసుకునేందుకు వెసులుబాటు కల్పించినట్లు ఆమె తెలిపారు. పరీక్ష సమయం ఉదయం10 గంటల నుండి 12 గంటలు వరకు మాత్రమే ఉంటుందన్నారు. పరీక్షకు సిద్ధమైన విద్యార్థులందరూ గంట సమయం ముందే పరీక్షా కేంద్రానికి రావాలని సూచించారు. ఈ ప్రవేశ పరీక్ష రాసేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే అర్హులని గుర్తు చేశారు.

మేరిగ మురళిధర్ ఆధ్వర్యంలో వైసిపిలో చేరుతున్న టిడిపి కార్యకర్తలు

టిడిపి నుండి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు మొదటి హరిజన వాడ, రెండో హరిజన వాడ, రామలింగయ్య కాలనీ, బీసీ కాలనీ తదితర ప్రాంతాల్లోని టీడీపి కి చెందిన 200 కుటుంబాలు వైసీపీ లో చేరాయి. టిడిపికి చెందిన నియోజక వర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కల్లూరు రవి, వైసీపీ సీనియర్ నాయకులు చేవూరు విజయ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. గూడూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మేరిగ మురళీధర్ , చేవూరు విజయ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పథకాలే ఆదుకుంటాయన్నారు. ప్రతి కుటుంబానికి వైసీపీ హయాంలో మంచి జరిగిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ కి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముప్పాళ్ళ చంద్రమోహన్ రెడ్డి, కట్టి కాల శేషు, రాజేష్, సనత్, కొట్టు గోవర్ధన్, దారా రమేష్, దారా బాబు పాల్గొన్నారు.

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి లోని నేదురుమల్లి నివాసంలో వెంకటగిరి రూరల్ మండలంలోని పారువోలు, బాలసముద్రసం, పాలింకోట గ్రామ పంచాయతీల నుండి తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాల్తిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, సాధనందరెడ్డి నేతృత్వంలో 30 కుటుంబాలు టిడిపి నుండి వైసిపిలో చేరాయి. వీరి అందరికి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీ లోకి ఆహ్వానించినారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి అభివృద్ధిని చూసి వైసిపిలో చేరినందుకు వారందరికీ అభినందనలు తెలిపారు.తనను నమ్మి తన ఆధ్వర్యంలో చేరిన అందరికీ అండగా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి మండల వైసీపీ అధ్యక్షులు కాల్తిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సదానంద రెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎల్ఐసి ఉద్యోగులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా స్థానిక ఎల్ఐసి కార్యాలయ ఆవరణలో ఇన్సూ రెన్స్ కార్పొరే షన్ ఎల్ఐసి ఉద్యోగుల ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు దస్తగిరి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి లక్ష్మణ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలను అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేస్తామన్నారు. తమ యూనియన్ సామాజిక కార్యక్రమాల్లో ఎల్లవేళలా ముందు ఉంటుందని తెలిపారు. వేసవికాలం అంతా మినరల్ వాటర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ భాను, అధికారులు , డెవలప్‌మెంటు అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, ఏజెంట్లు, పాలసీదారులు పాల్గొన్నారు.

25 లోపు పెండింగ్ క్లెయిమ్స్ పూర్తి చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: పెండింగ్ క్లెయిమ్స్ ఈ నెల 25వ తేదీ లోపు ఆర్ఓలు తప్పక పూర్తి చేసేలా రోజువారీ సమీక్షతో చర్యలు ఉండాలని, సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రాల్లో కనీస సదుపాయాల కల్పన ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఈఆర్ఓలు, ఎఈఆర్ఓ లతో వర్చువల్ విధానంలో నోడల్ అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ఓ లు పెండింగ్ క్లెయిమ్స్ పై త్వరిత గతిన ఈ నెల 25వ తేదీ లోపు తప్పక చర్యలు తీసుకోవాలని, సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రాల్లో కనీస సదుపాయాల కల్పన ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హోమ్ ఓటింగ్, అబ్సెంటి ఓటర్లకు, అత్యవసర సర్వీసులు శాఖల ఉద్యోగులకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ విధివిధానాలను వివరించారు. హోమ్ ఓటింగ్ పై సెక్టరల్ అధికారులు, బిఎల్వో లు బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. ఎపిక్ కార్డులు రిటర్న్ వచ్చినవి బిఎల్వో ల ద్వారా సంబంధిత ఓటరుకు అందేలా పక్కాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నోడల్ అధికారులు వారి సంబంధిత విధులు షెడ్యూల్ మేరకు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ, పెంచల కిషోర్, వివిధ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు స్కౌట్స్అండ్ గైడ్స్‌లో శిక్షణ పొందాలి

స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : విద్యార్థి దశ నుండే స్కౌట్ అండ్ గైడ్స్‌లో శిక్షణ పొందాలని వడమాల పేట జిల్లా పరిషత్ హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు కరుణ నవనీతం పేర్కొన్నారు. శుక్రవారం వడమాల పేట జడ్పీ హైస్కూలులో ప్రధానోపాధ్యాయురాలు కరుణ నవనీతం నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో రెండు స్కౌట్ యూనిట్స్, ఒక గైడ్ యూనిట్లను గైడ్ కెప్టెన్ జయప్రద స్కౌట్ మాస్టర్ చంద్ర శేఖర్ రాజు, వేలాయుధం ముగ్గురు ఉపాధ్యాయులను నియమించి ఒక్కొక్క ఉపాధ్యాయునికి యూనిట్‌లో 32 మంది చొప్పున 96 మంది విద్యార్థులను మూడు యూనిట్‌లుగా ఏర్పాటు చేశారు. విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శారీరక, మానసిక ఓర్పు, సహనాన్ని పెంపొందించుకుంటూ సమాజ సేవలో విశిష్ట సేవలు అందించడానికి ఈ శిక్షణ తోడ్పడుతుందని ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థి దశలోనే శిక్షణ పొంది ఉన్నత స్థాయికి వెళ్లేందుకు చక్కని మార్గమని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ ఏ వెంకటేశ్వర్లు విద్యార్థులకు గైడ్స్ సంబంధించిన శిక్షణ తరగతుల గురించి వివరిస్తూ స్కౌట్స్ అండ్ గైడ్స్‌పై ప్రత్యేక అవగాహనను కల్పించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా వయోజన వనరుల కమిషనర్ ఎంఎంరెడ్డి ప్రాథమిక శిక్షణ ఇచ్చి , పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుల చేతులు మీదుగా బాడ్జ్ ఇప్పించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్‌మాస్టర్స్ చంద్ర శేఖర్ రాజు, వేలాయుధం, గైడ్ కెప్టెన్ జయప్రద, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించు కోవాలి: ఆర్‌డివో

మాట్లాడుతున్న గూడూరు ఆర్‌డివో కిరణ్‌కుమార్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఎలక్షన్ విధులలో పాల్గొనే ఉద్యోగులు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకోవాలని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు మండల పరిధిలో అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈ క్రమంలో పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకునే వారు సంబంధిత తాసిల్దార్ కార్యాలయాల్లో ఈనెల 22వ తేదీలోగా ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకొని పోస్టల్ బ్యాలెట్లు పొందాలని తెలిపారు.

గూడూరు టౌన్ : ఎలక్షన్ విధులలో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్లు పొందేందుకు తహశీల్దారు కార్యాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని గూడూరు మండల తహశీల్దారు కరుణ కుమార్ తెలిపారు. స్థానిక తహశీల్దారు కార్యా లయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు మండల పరిధిలో అన్ని చర్యలూ తీసుకుంటున్నామని ఈ క్రమంలో పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకునే వారు సంబంధిత తహశీల్దారు కార్యాలయాల్లో ఈనెల 22వ తేదీలోపు ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకొని పోస్టల్ బ్యాలెట్లు పొందాలని తెలిపారు. గూడూరు తహశీల్దారు కార్యాలయంలో అందుకు అవసరమైన హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.

కోట : గూడూరు నియోజక వర్గంలోని అన్ని తహశీల్దారు కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని కోట తహశీల్దారు నాగరాజరావు, ఎంపిడిఓ శంకరయ్య తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం కోట తహశీల్దారు కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హెల్ప్ డెస్క్ ద్వారానే సంబంధిత పోస్టల్ బ్యాలెట్ పొందేందుకు ఈనెల 22న చివరి తేది అని తెలిపారు. ఎక్కడ ఓటు ఉంటే అక్కడే పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారి తెలిపారు.ఈ సమావేశంలో ఎంపీడీవో శంకరయ్య, డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జున్ రావు పాల్గొన్నారు.

వాకాడు: గూడూరు నియోజకవర్గంలోని అన్ని తహశీల్దారు కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని గూడూరు నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నరసింహారావు తెలిపారు.శుక్రవారం మధ్యాహ్నం వాకాడు తహశీల్దారు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెల్ప్ డెస్క్ ద్వారానే పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ పొందేందుకు ఈనెల 22 చివరి అని, సంబంధిత 12-ఫామ్స్, 20 ఫామ్స్ ఎక్కడ ఓటు ఉంటే అక్కడే దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారి తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్రావు, ఎంఈఓ అలీ బాష , తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

బాలాయపల్లిలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-బుచ్చి నాయుడుకండ్రిగ: మండలంలోని కాటూరు వైసి గ్రామంలో ఉదయం 104 ద్వారా 'ఇంటి వద్దకే డాక్టర్' కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ దివాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య శిబిరంలో భాగంగా అన్ని రకాలైన వ్యాధులకు ప్రభుత్వమే ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ప్రభుత్వంలో లేని మందులను ప్రైవేటులో కొనుగోలు చేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నామని వైద్యులు తెలిపారు. పాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ దివాకర్ మాట్లాడుతూ దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారు, మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్, పక్షవాతం వంటి జబ్బులకు నెలకు సరిపడా మందులు ఉచితంగా అందిస్తామని తెలిపారు. ప్రతి నెలా వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. 77 రకాల మందులు అందిస్తామని డాక్టర్ దివాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపరువైజర్ వెంకటేశ్వర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బాలాయపల్లి: ప్రజా ఆరోగ్య సమస్యల పరిష్కారానికి 104 వైద్య సేవలు అండగా ఉంటాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి వి ప్రమీల పేర్కొన్నారు. మండలంలోని అలిమిలిలో 104 వైద్య సేవలపై శుక్రవారం సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారికి ఉచితంగా నెలకి సరిపడా మందులు అందిస్తామన్నారు. అంతే కాకుండా రక్త పరీక్షలు నిర్వహి స్తున్నామని తెలిపారు. అంతే కాకుండా అనారోగ్య పరిస్థి తులకు అనుగుణంగా వైద్య పరీక్షలు చేస్తామని తెలిపారు. ఈసీజీ సౌకర్యం వుందన్నారు. నడవలేని స్థితిలో ఉన్న వారికి ఇంటి వద్దకే వెళ్లి వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లిఖిత, డాక్టర్ లియోని, సిహెచ్ ఓ నీరజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బొజ్జల సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరుతున్న పసల రవి

టిడిపి గూటికి పసల రవి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని 1వ వార్డుకు చెందిన ప్రముఖ ఇటుకల వ్యాపారి పసల రవి శుక్రవారం టిడిపిలో చేరారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో రవి టిడిపి తీర్థం పుచ్చు కున్నారు. రవికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని, రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి పని చేయాలని సుధీర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు విజయ్ కుమార్, నవయుగ నారాయణ, సన్నీ, పసల రామకృష్ణ పాల్గొన్నారు.

పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులు

గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నెలబల్లి, రెట్టపల్లి గ్రామం నుంచి యాభై వైసీపీ కుటుంబాలు మన్నెం సూర్య నారాయణ ఆధ్వర్యంలో టిడిపిలో చేరాయి. వీరిని టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలోనే గ్రామాలు బాగా అభివృద్ధి చెందాయన్నారు. ఈ ఎన్నికల్లో టిడిపి గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్, సాయి కుమార్, తంబయ్య, గిరిధర్, కోటేశ్వరరావు, గిరిప్రసాద్, సుప్రజ, సురేఖ, మమత, అంకమ్మ , పెటేటి వెంకటేశర్లు, నెలటూరు చిరంజీవి, జాకీర్, శివా, నరసరాజు పాల్గొన్నారు

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న అగ్ని మాపక శాఖ సిబ్బంది

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక ఎంజీఎం హాస్పిటల్‌లో జాతీయ అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తి అగ్నిమాపక దళ శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణపై శుక్రవారం అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అక్కడ అమర్చిన భద్రతా పరికరాలు ఎలా ఉపయోగించాలి? పొగ ఎక్కువగా వ్యాపిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్, అగ్నిమాపకదళ ఏరియా అధికారి నాగేశ్వర రెడ్డి, నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక అధికారి గుణశేఖర్ రెడ్డి అన్నారు. ఆరవ రోజు అగ్ని మాపక వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం స్థానిక సెంట్రల్ రైల్వే ఆసుపత్రి, గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు.

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

ఘనంగా ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం ఆవుల పల్లె పంచాయతీ పెద్ద పల్లె మండల ప్రాథమిక పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు అందరూ కలిసి ఓం ఆకారాన్ని అందంగా తీర్చిదిద్దారు. ఓం చుట్టూ క్యాండిల్స్, పుష్పాలను తీర్చిదిద్దారు. అనంతరం సరస్వతి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువైన సమాచారం అందించి విద్యార్థులకు ఆశీర్వాదం అందించారు. చివరగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అందరినీ ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు.

ఎన్నికల తనిఖీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న రోహన్ ఠాగూర్

ఎన్నికల నిబంధనలు పాటించాలి

- నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు రోహన్ ఠాగూర్

ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్: ఎన్నికల నిబంధనలు పాటించాలని నియోజకవర్గ పరిశీలకులు రోహన్ ఠాగూర్ అన్నారు. శుక్రవారం బంగారుపాళెం మండలం లోని కొదలమడుగు తనిఖీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమాలను తూచా తప్పక పాటించాలని తనిఖీ కేంద్రంలో ప్రతి వాహనాన్ని తనిఖీ చేపట్టాలని, నగదు మద్యం ఓటర్ల ప్రభావితం చేసేందుకు ఇతర వస్తువులను తరలిస్తుంటే గుర్తించి వాటిపై కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివశంకర్ ఫ్లైయింగ్ స్క్వాడ్ ఇన్‌ఛార్జి శ్రీధర్, తనిఖీ కేంద్ర అధికారి శంకరయ్య, పోలీసులు పాల్గొన్నారు.

అంజేరమ్మ మృతికి సంతాపం

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: నగరి మున్సిపాల్టీ గాండ్ల వీధికి చెందిన టిడిపి నాయకులు వెంకటేశులు శెట్టి తల్లి అంజేరమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకుని నగరి నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులను కలిసి టిడిపి అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా

ఈ కిడ్స్ - ఈ చాప్స్ కిడ్స్ గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్: నగరి పాఠశాలలో శుక్రవారం ఈ కిడ్స్ - ఈ చాప్స్ కిడ్స్ గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏజీఎం కిషోర్ హాజరై పిల్లలకు మార్గనిర్దేశం చేశారు. విద్యతోనే ఉన్నత స్థానాలకు వెళ్లవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ ప్రిన్సిపాల్ కార్తీక్, కోఆర్డినేటర్లు ద్రాక్షాయిణి, వరలక్ష్మి, ఆర్ ఎస్‌టి సాయి, సుదర్శన్, ఆర్ ఐ కిరణ్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -కోట : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోట ఎంపిడిఓ శంకరయ్య అన్నారు. శుక్రవారం కోట మండలంలోని వంజివాక పంచాయతీలో సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ ఎలెక్టోరల్ పార్టిసిపేషన్‌ను ఎంపిడిఓ శంకరయ్య, పంచాయతీ సెక్రటరీ రియాజుద్దిన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సచివాలయం సిబ్బంది ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ మేరకు విద్యార్థులకు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రతిజ్ఞ చేయించారు.

నిరుపయోగంగా బైరెడ్డిపల్లి ఆర్‌టిసి బస్టాండు

మందుబాబులకు అడ్డాగా ...

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: దాతలు ఇచ్చిన స్థలంలో లక్షలాది రూపా యలు ఖర్చుపెట్టి ప్రజల సౌకర్యార్థం చాలా ఏళ్ల క్రితం ఆర్‌టిసి బస్టాండ్ నిర్మించారు. కానీ ప్రస్తుతం ఆర్‌టిసి బస్ స్టాండ్ కు బస్సులు వెళ్లే పరిస్థితి లేదు. నిరుపయోగంగా మారడంతో రోడ్డుపైనే బస్సుల కోసం ప్రయాణికుల నిరీక్షిస్తూ ఎండకు, వర్షానికి అవస్థలు పడాల్సి వస్తోంది. ప్రయాణికులకు నీడను అందించాల్సిన బస్టాండ్ ప్రస్తుతం మందుబాబులకు అడ్డాగా మారింది. పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అధికా రులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి మండుతున్న ఎండలను దృష్టిలో వుంచు కుని ప్రయాణికులు రోడ్డుపై నిలబడకుండా బస్టాండ్‌లో నిలబడేందుకు చర్యలు తీసుకోవాల్సి వుంది. ప్రయాణి కులకు ఇక్కడ తాగునీరు అందుబాటులో వుంచాలని, బస్టాండుకు బస్సు వచ్చేలా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు .

నిరుపయోగంగా వున్న బైరెడ్డిపల్లి ఆర్‌టిసి బస్టాండు

పరిసరాల పరిశుభ్రతకు ఫ్రైడే డ్రైడే పాటించాలి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: పరిసరాల పరిశుభ్రతకు ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించాలని జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు సూచించారు. ఫ్రైడే డ్రై- డేలో భాగంగా జిల్లా మలేరియా అధికారి పట్టణ పరిధిలోని శుక్రవారం 29వ వార్డు మిట్టూరు- 1సెక్రెటేరియట్ , నెహ్రూ నగర్‌లో నిర్వహించిన డ్రై డేలో పాల్గొని కొన్ని గృహాలను పరిశీలించారు. కొన్ని ఇళ్లలో నిల్వ ఉన్న నీటిలో పెరుగుతున్న దోమ లార్వాలను గుర్తించి తొలగించారు. వార్డు హెల్త్ సెక్రటరీ, ఆశాలకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇంటి యజమానులకు నిల్వ ఉంచుకున్న నీటిపై మూతలు ఉంచాలని, దోమల ద్వారా వచ్చే జ్వరాలను ఎలా నియంత్రించ వచ్చో ఆరోగ్య సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రా రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ నారాయణ, శానిటరీ సెక్రెటరీ మోహన ప్రియ, ఏ యన్. ఎం అమృత, ఆశా జగదీశ్వరీ పాల్గొన్నారు.

హెల్త్ సెక్రటరీలకు, ఆశా వర్కర్లకు సూచనలు ఇస్తున్న మలేరియా అధికారి

మూడు నెలలుగా విద్యుత్ సరఫరా నిల్

- వేడి భరించలేక మేడలెక్కిన చంటి పిల్లల తల్లులు
- పట్టించుకోని విద్యుత్ అధికారులు

ప్రజాశక్తి -గంగవరం: మండలంలోని సాయి నగర్ తులసమ్మ వీధిలో గత మూడు నెలలుగా కరెంటు సక్రంగా సరఫరా లేకపోవడంతో ఆ ప్రాంతం వారు ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో వేడికి తట్టుకోలేక చంటి పిల్లల్ని తీసుకొని రాత్రి సమయాలు మిద్దెలపై గడపాల్సిన దుస్థితి ఏర్పడిందని అంటున్నారు. ఈ విషయమై అనేకసార్లు సంబంధిత అధికారులకు అర్జీ రూపంలో తెలిపామని, స్పందనలోనూ ఫిర్యాదు చేశామని అయినా విద్యుత్ అధికారులు స్పందించలేదని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్ ఓవర్ లోడ్ కావడంతోనే ఇలా జరుగుతోందని అనేకసార్లు ట్రాన్స్‌ఫార్మర్ మార్చాలని ఫిర్యాదు చేసినా ఫలితం దక్కలేదని సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తమకు విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేయాలని కోరారు.

ఎంఈవో సేవలు మరువలేనివి: డీఈవో

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలంలో ఎంఈఓగా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన సాయిలీల సేవలు మరువలేనివని డిఈవో దేవరాజ్ ప్రశంసించారు. 36 సంవత్సరాల విద్యా శాఖలో ఎనలేని సేవలందించిన సాయిలీలకు శుక్రవారం ఉద్యోగ విరమణ సందర్భంగా డిఈఓ దేవరాజ్ , ఎంఈఓ 2 సుబ్రమణ్యం ఆధ్వర్యంలో బైరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. 36 సంవత్సరాలుగా విద్యాశాఖలో పనిచేసి నాడు నేడు కార్యక్రమాల్లో గాని, ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల క్రమశిక్షణలో ఉండేలా చూసి విద్యార్థిని విద్యార్థులకు తగిన విద్య అందేలా చర్యలు చేపట్టి ఎంఈవోగా ఆమె చేసిన సేవలను ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, పలమనేరు, గంగవరం ఎంఈఓ లు , మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె అందించిన విందు భోజనం స్వీకరించారు.

సాయిలీల దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కంపోస్ట్ యార్డ్‌పై కలెక్టర్ జోక్యం చేసుకోవాలి..

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: మున్సిపల్ డంపింగ్ యార్డ్ లో వస్తున్న విష వాయువు పొగలను నివారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డంపింగ్ యార్డ్‌ను మార్పు చేయడానికి చర్యలు చేపట్టాలని సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు కోరారు. సిపిఐ లెనిన్ నగర్ పార్టీ శాఖ సమావేశం కె మణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో యస్ నాగరాజు మాట్లాడుతూ రెండు వారాల క్రితం చిత్తూరు నగరపాలక సంస్థకు సంబంధించిన కంపోస్ట్ యార్డు అధికారుల నిర్లక్ష్యం వల్ల కాలిపోవడమే కాకుండా అందులోనే వస్తున్న విష వాయువు పొగలు వ్యాపించకుండా నిలుపుదల చేయడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా విమర్శించారు. కంపోస్ట్ యార్డ్ కాలి రెండు వారాలు అవుతున్నా ఇప్పటికీ కంపోస్ట్ యార్డు లోని కలుష్యం పొగలు వస్తూ అక్కడి నివసిస్తున్న ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని అనారోగ్యంతో ఇబ్బందులకు గురి అయ్యే ప్రమాదం వుందని వ్యాపిస్తున్న పొగల వల్ల చిన్నపిల్లల కాకుండా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు.

సహృదయంతో ఆశీర్వదించండి : సుధీర్ రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ప్రజలు సహృదయంతో ఆశీర్వదించాలని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని 14, 31, 32వ వార్డుల పరిధిలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలందరూ టీడీపీ కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరుకున్నారు. ఇక వైసీపీ నేతల బెదిరింపులకు భయపడి వలంటీర్లు రాజీనామా చేయొద్దన్నారు. ప్రజలకు సేవ చేసే వలంటీర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించమన్నారు. వలంటీర్లను యథా విధిగా చంద్రబాబు కొనసాగించి రెట్టింపు జీతాలు ఇస్తామన్నారు. శ్రీకాళహస్తి వాసులకు ఏకష్టం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తనకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు, పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ ఇన్ ఛార్జి కంఠా రమేష్, ఎస్సీవీ దిలీప్, సత్రవాడ ప్రవీణ్, కాసరం రమేష్, కిట్టు, గుర్రప్పశెట్టి, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, యస్వంత్, విక్కీ, నారాయణ, ప్రతాప్, జనసేన చక్రధర్ పాల్గొన్నారు.

జనావాసంలోకి జింక

అటవీ శాఖ సిబ్బందికి అప్పగింత

జనావాసంలోకి వచ్చిన జింక

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: అటవీ ప్రాంతం నుంచి తప్పించుకున్న ఓ జింక చిత్తూరు నగరంలోని సత్య నారాయణపురంలో శుక్రవారం ప్రత్యక్షమైంది. దీన్ని గుర్తించిన చిత్తూరు రూరల్ లైన్ ఇన్‌స్పెక్టర్ అన్నదొరై వెంటనే అటవీ శాఖ అధికారులకు సమా చారం అందించారు. అటవీ శాఖ సిబ్బంది వెంటనే వాహనాన్ని తీసుకొచ్చి జింకను తీసుకెళ్లారు.

ఆహార నియమాలతో లివర్ వ్యాధుల నుండి రక్షణ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే సిబ్బంది జీవనశైలి మార్పులతో లివర్ సమస్యలను పూర్తిగా నివారించవచ్చని ఈ దిశగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రపంచ లివర్ దినోత్సవ సందర్భంగా చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాజు పేర్కొన్నారు. ముఖ్యంగా చెడు వ్యసనం అయిన ఆల్కహాల్, పొగాకుకు బానిస కావడం, విపరీతమైన కొవ్వు పదార్థాలు, మసాలా దినుసులు తినటం ద్వారా ఎక్కువగా లివర్ వ్యాధులకు గురవుతారన్నారు. జీవనశైలి మార్పులతో ప్రతిరోజు ఆరోగ్యకర ఆహారం తీసుకోవడం, శారీరక వ్యాయామం తప్పనిసరి చేయడం, చెడు వ్యసనాలకు దూరంగా ఉండటంతో పూర్తిగా ఈ లివర్ వ్యాధుల నుంచి తప్పించుకోవచ్చు, ఆ దిశగా పయనించి అందరూ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ జానకిరావు, డాక్టర్ శిరీష, శ్రీవాణి పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఇబ్బందులకు ప్రత్యామ్నాయం అనుసరించాలి..

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు ఆర్డీఓ కార్యాలయంలో రానున్న ఎన్నికల దృష్ట్యా నామినేషన్ల దాఖలు కార్యాక్రమం కారణంగా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కార్యాలయం వద్ద రోడ్డుపై వంద కిలో మీటర్ల మేర ఇరువైపులా బారికేడ్ ఏర్పాటు చేశామని పలమనేరు ఆర్‌డీవో సూచించారు. ఈ కారణంగా ఈ నెల 29వ తేది వరకు ట్రాఫిక్ ఇబ్బందులకు ప్రజలు పోలీసు చూపే ప్రత్యామ్నాయ మార్గాలు వినియోగించుకుని సహకరించాలని వారు కోరారు.

ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి రూరల్: పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు అని ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి అన్నారు. మండలంలోని ఊరందూరు పంచాయతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులచే అనేక రకాల మామిడి, పనస, అరటి, సపోటా, కొబ్బరి, జామ, అలనేరేడు వంటి నీడనిచ్చే, కాయలు, పండ్లు కాసే ఉన్నత స్థాయి హైబ్రిడ్ మొక్కలను నాటారు. వీటిని ప్రత్యేకంగా నర్సరీ నుంచి తెప్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి మాట్లాడుతూ పచ్చదనం ఉంటేనే భూగోళం వేడెక్కకుండా ఉంటుందని, వాతావరణంలో ఆక్సిజన్ శాతం పెరుగుతుందని, వర్షాలు సకాలంలో పడతాయని, భూగర్భ జలమట్టాలు పెరుగుతాయని, చెట్లు వాతావరణ కాలుష్యాన్ని తగ్గిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడం, వాటిని కాపాడడం వంటి పనులను తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్ ను కూడా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, రమేష్ బాబు, మల్లికార్జున, శ్రీనివాసులు, వరలక్ష్మి, రమేష్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీకి మొదలియార్ సంఘం పూర్తి మద్దతు

- మొదలియార్ సామాజిక వర్గ మినీ మహానాడులో ఏకగ్రీవ తీర్మానం
- పాల్గొన్న టీడీపీ నగరి అభ్యర్థి గాలి భాను

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: నగిరి నియోజకవర్గంలోని సెంగుందర్ మొదలియార్ సామాజిక వర్గానికి చెందిన దాదాపు మూడు వేల మందితో నగరి మున్సిపాలిటీ పరిధిలోని కెవిపిఆర్‌లోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో మినీ మహానాడు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మొదలియార్ సంఘం నాయకులు మాట్లాడుతూ గత 2019వ సంవత్సరం ఆనాటి ప్రతిపక్ష పార్టీ, నేటి అధికార పార్టీ అయినటువంటి వైసీపీ వ్యవస్థాపక అధ్యక్షులు, సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మొదలియార్ సామాజిక వర్గాన్ని పూర్తిగా ఆదుకుంటామని, తమిళనాడు తరహాలోనే మరమగ్గ కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందజేయడంతో పాటు 50ఏళ్ల వయసుకే పెన్షన్లు మంజూరు చేస్తామని, స్థానికంగా ఓ టెక్స్ టైల్ పార్కును కూడా ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి గెలిచాక వాగ్దానాలన్నింటినీ తుంగలో తొక్కారన్నారు. తద్వారా నేత వృత్తి తప్ప మరో వృత్తి తెలియని నేత కార్మికులు పక్క రాష్ట్రాల్లోకి వలస కార్మికులకు వెళ్లి పని చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, పక్క రాష్ట్రాలలో లిఫ్ట్ ఆపరేటర్లుగా, సెక్యూరిటీ గార్డులుగా, హోటల్లో క్లీనింగ్ పనులు చేసుకుంటూ ఆకలికి కుటుంబ పోషణకై బిక్షమెత్తుకునేంత దీనమైన పరిస్థితికి దిగజారి పోవడానికి వైకాపా ప్రభుత్వమే కారణమని, కావున తమ నేత కార్మికులని ఇంత దారుణమైన పరిస్థితికి తీసుకువచ్చిన వైసీపీ మంత్రి రోజాకి తగిన గుణపాఠం నేర్పించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. నేత కార్మికులను ఆదుకోవడంతోపాటు ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలో ఉపయోగించబడే యూనిఫామ్లకు ఆర్డర్లను నగరిలోని నేత కార్మికులకి ఆర్డర్ ఇప్పించడంతోపాటు, 50 ఏళ్లకే పెన్షన్ మంజూరు చేయడం, ప్రభుత్వ పథకాలను వర్తింప చేయడం, అలాగే తమిళనాడు తరహాలో దాదాపు 5యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడంతో పాటు నగరిలో ఒక టెక్స్ టైల్ పార్కును కూడా ఏర్పాటు చేస్తామని నగరి టీడీపీ అభ్యర్థి గాలి భానుప్రకాష్ లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడిన భాను ప్రకాష్ నగరి నియోజకవర్గం అంటేనే రాష్ట్రమంతా కూడా గుర్తుకొచ్చేది నేత వృత్తియేనని అలాంటి కార్మికులకు ద్రోహం చేసి దారుణమైన పరిస్థితికి తీసుకొచ్చింది వైసీపీ, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి రోజా అని, మొదలియార్ సామాజిక వర్గ ఇంటి కోడలు అని మభ్యపెట్టి, మాయ మాటలు చెప్పి ఓట్లు పొంది, గెలిచాక వారికి తీరని అన్యాయం చేయడంతో పాటు కూలి రేట్ల పెంపు విషయంలో చేసిన ఉద్యమాలలో దాదాపు 46 మంది మీద కేసులు అక్రమ కేసులు బనాయించారని, అందుకే ఈసారి మూకుమ్మడిగా తెలుగుదేశం పార్టీకే వారి మద్దతును తెలుపుతున్నారన్నారు. ఇక్కడి పరిస్థితిలను తమ అధినేత చంద్రబాబు నాయుడుకి వివరించడంతో నగరి నియోజక వర్గంలో ప్రచార నిమిత్తం పుత్తూరులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ నేత కార్మికులకు వరాలు ఇచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు వీకేవీఎస్ వాసు, ఎస్.ఎస్.పొన్ను స్వామి, హై కోర్టు న్యాయవాది గణేషన్, మాజీ పుత్తూరు మున్సిపల్ చైర్మన్ కరుణాకరన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు: కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశంలో అబ్జర్వర్లు, ఎస్పీ మణికంఠ ఛందోలు, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ బి.పుల్లయ్యలతో కలసి జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎక్స్పెండిచర్, ఇన్కమ్ టాక్స్, జిఎస్టి, సిఎస్ఎస్టి, లీడ్ బ్యాంక్ మేనేజర్, ఎక్సైజ్, యంసిసి, సి-విజిల్ టిమ్స్ నోడల్ ఆఫీసర్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. 1771 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. 1,266 లొకేషన్స్ ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్, వీడియో కవరేజీ, సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరుగుతుందని తెలిపారు. 425క్రిటికల్ కేంద్రాలలో బయట, లోపల వీడియో కవరేజ్, వెబ్ క్యాస్టింగ్ సూక్ష్మ పరిశీలకులు ఉంటారని తెలిపారు. ఎఫ్ఎస్టి, ఎస్-ఎస్టి, విఎస్టి టిమ్స్ ఏర్పాటు చేసి వారికి ట్రైనింగ్ ఇచ్చి ఇప్పటికే వారి పరిధిలోని 24గంటలు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను జాగ్రత్తగా తనిఖీలు చేయాలని, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, టీమ్స్ వారికి కేటాయించిన ప్రాంతాల తరుచుగా పర్యటించాలన్నారు. తనిఖీ సమయంలో వీడియో కవరేజ్ చేయించాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకుల నోడల్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి, డిఎస్పీ, లా అండ్ ఆర్డర్ నోడల్ ఆఫీసర్ శరవన్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జె.అరుణ, యంసిసి నోడల్ ఆఫీసర్ మురళీకృష్ణ, గుణశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలోనే వన్నెకుల క్షత్రియుల అభివృద్ధి: కాశీ నాయకర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: వన్నెకుల క్షత్రియుల అభివృద్ధి వైసీపీలోనే సాధ్యమని వన్నకుల క్షత్రియుల సంఘం జిల్లా అధ్యక్షులు కాశీ నాయకర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక గాంధీ రోడ్డు నందు గల వన్నె కల క్షత్రియుల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వన్నకుల క్షత్రియుల సంఘం జిల్లా అధ్యక్షులు ఇతర నాయకులు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో రెండు కుల సంఘాలు లేవని ఉన్నది ఒకటే సంఘమని తెలుగుదేశం నాయకులు తమ సంఘం నాయకులు కులస్తుల మధ్య చిచ్చు పెడుతున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో తమ కులానికి చిత్తూరు నియోజకవర్గంలో రెండెకరాల భూమిని చిత్తూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి విజయానంద రెడ్డి ఆధ్వర్యంలో తమకు ప్రభుత్వం నుంచి లభించిందని ఇందుకు గాను విజయానంద రెడ్డి రూ. 20లక్షలను తన సొంత నిధుల నుంచి ఇవ్వడం జరిగిందని తమ కులస్తులంత వైసీపీకి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు.

రేపటి నుంచి తిరుమల శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

ప్రజాశక్తి-తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు మూడు రోజులపాటు సాలకట్ల వసంతోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేటట్లుగా ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించడం ఆనవాయితీ. 21వ తేదీన ఉదయం 6.30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ మలయప్ప స్వామివారు నాలుగు మాడవీధులలో ఊరేగుతారు. అనంతరం వసంతోత్సవ మండపానికి వేంచేపు చేశారు. ఇక్కడ వసంతోత్సవ అభిషేక నివేదనలు పూర్తయిన అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు.

రెండవరోజు 22న శ్రీ భూ సమేత శ్రీ మలయప్పస్వామివారు ఉదయం 8 నుంచి 10గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాడ వీధులలో ఊరేగుతారు. అనంతరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. చివరిరోజు 23న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారితో పాటుగా శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, శ్రీ రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగి సాయంకాలానికి ఆలయానికి చేరుకుంటారు.

ఈ సందర్భంగా ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుంచి 4గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. కాగా ప్రతి రోజు సాయంత్రం 6 నుండి 6.30 గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహిస్తారు.

వసంత ఋతువులో శ్రీ మలయప్పస్వామివారికి జరిగే ఈ ఉత్సవానికి 'వసంతోత్సవ'మని పేరు ఏర్పడింది. ఈ క్రతువులో సుగంధ పుష్పాలను స్వామికి సమర్పించటమే కాక వివిధ ఫలాలను కూడా నివేదించడం ఈ వసంతోత్సవంలో ప్రధాన ప్రక్రియ.

వసంతోత్సవాన్ని పురస్కరించుకొని 23న అష్టదళ పాదపద్మారాధన, 21 నుంచి 23వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

నెత్తకుప్పంలో టీడీపీ ప్రచార రథం ప్రారంభం

ప్రజాశక్తి-రామచంద్రపురం: మండలంలోని నెత్తకుప్పం డివిజన్‌లో చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పులివర్తి నాని ఆదేశాల మేరకు జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి జెడి జగన్ ఆధ్వర్యంలో మొదటి ప్రచార రథం ప్రారంభించడం జరిగింది. శుక్రవారం నెత్తకుప్పం గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారికి అభిషేకం నిర్వహించి అమ్మవారిని విశేషంగా అలంకరించి పులివర్తి నాని గెలుపు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. డివిజన్లోని నాయకులంతా అంకితభావంతో ప్రమాణం చేయడం జరిగింది. జేడీ జగన్, లీలామోహన్, తిరుమలరెడ్డి, కలిసి కూటమి పార్టీల జెండాలను ఊపి ఈ ప్రచార రథాన్ని ప్రారంభించడం జరిగింది. జిల్లా యువత కార్యదర్శి జె.డి జగన్ మాట్లాడుతూ ప్రచార రథం ముఖ్య ఉద్దేశం నియోజకవర్గంకి నాని అన్న చేయబోవు అభివృద్ధి అలాగే చంద్రబాబు చేయబోయే రాష్ట్ర సంక్షేమం గురించి గడపగడపకు చేరవేయాలని ఉద్దేశంతో ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల తిరుమల రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు లీలా మోహన్, మండల ప్రధాన కార్యదర్శి రావిళ్లగిరిబాబు, మండల నాయకులు కమలాకర్ రెడ్డి, రామిరెడ్డి, రవి, హరి, బూత్ నాయకులు యారం యశ్వంత్, బొడ్డు వేణు, బొడ్డు చిన్నస్వామి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు

రేపటి నుంచి శ్రీ కోదండ రాముని తెప్పోత్సవాలు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుపతి శ్రీకోదండరామ స్వామివారి తెప్పోత్సవాలు ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ప్రతిరోజు రాత్రి 7 గంటల నుంచి 8.30గంటల వరకు శ్రీరామచంద్ర పుష్కరిణిలో ఈ ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి. ఈ సందర్భంగా ప్రతిరోజు ఉదయం 8 నుంచి 9.30గంటల వరకు శాస్త్రోక్తంగా స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. మొదటిరోజు ఐదుచుట్లు, రెండో రోజు ఏడు చుట్లు, చివరిరోజు తొమ్మిది చుట్లు స్వామివారు తెప్పలపై విహరిస్తారు.

సరిహద్దు చెక్ పోస్టుల వద్ద తనిఖీలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట: రాష్ట్రంలో ప్రస్తుతం ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంగా ఎన్నికల కమిషనర్ అధికారి ఆదేశాల మండల పరిధిలోని కర్ణాటక బార్డర్ చెక్ పోస్ట్ కానుగమాకులపల్లి వద్ద ఎస్ఎస్‌టి అధికారి లక్ష్మి ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహ నం, నాలుగు చక్ర వాహనాలు, త్రీ వీలర్ వాహనాలు క్షుణం గా తనిఖీ చేశారు. కర్ణాటక బార్డర్ నుంచి ఎలాంటి అక్రమ మద్యం, నగదు రాకుండా ప్రతినిత్యం వచ్చిపోయే వాహ నాలను తనిఖీ చేస్తూ రికార్డులు లైసెన్స్ లేని వాహనాలను సంబంధిత అధికారులకు తెలియజేస్తూ విధులు నిర్వహిం చారు.ఎన్నికల నేపథ్యంలో సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో కాని స్టేబుల్ శ్రీనివాసులు, కుమార్, ఈశ్వరయ్య వీడియో గ్రాఫర్ గౌతమ్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ రథసారధి సిఎం జగన్ : జడ్‌పిటిసి

ప్రజాశక్తి-చెన్నూరు : వైఎస్.జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందు తాయని, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని చింతకొమ్మదిన్నె జడ్‌పిటిసి నరేన్ రామాంజనేయులురెడ్డి అన్నారు, శుక్రవారం ఆయన వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి మైనార్టీ కాలనీలోని 4,5 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిందని, ప్రతి కుటుం బంలో మేలు జరిగి ఉంటేనే వైసిపి పట్టం కట్టాని కోరారు. సంక్షేమ పథకాలు అమలు జగన్‌తోనే సాధ్యమన్నారు. కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పి. రవీంద్రనాథరెడ్డిని, కడప ఎంపీ అభ్యర్థి వై.ఎస్. అవినాష్‌రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అన్వర్ బాషా, మునీర్ అహ్మద్, జుమన్, నూర్, సాదిక్ అలీ, కరీం, షఫీర్, అబ్దుల్ రబ్, వారిష్, హస్రత్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి, ఎంపిపి చీర్ల సురేష్ బాబు, జి.ఎన్ భాస్కర్‌రెడ్డి, ఆర్‌వీఎస్ఆర్, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు గణేష్ రెడ్డి, ఎం.రవి రెడ్డి, జెసిఎస్ కన్వీనర్లు నిరంజన్ రెడ్డి శ్రీనివాసరాజు, గుమ్మల మధుసూదన్ రెడ్డి, మెడికల్ రవి, కార్యకర్తలు పాల్గొన్నారు